

# చెరగని గురుతులు

**రివ్వన** వీచిన చల్లగాలి నరాల్ని జివ్వు మని పించింది! కోటు కాలర్‌ని చెవులమీదికి లాక్కున్నాను. టైమెంతయిందో?

చేతి వాచీ వైపు చూసుకొన్నాను. . . సరిగా పన్నెండు!

కొత్త ఎంబాసిడర్ కారు దూసుకు పోతూంది— మెర్క్యురీ దీపాల తోరణాల మధ్య నుండీ.

వెలుగూ. . చీకటి. . వెలుగు. . చీకటి. .

కారు లైట్లు చిమ్మే వెలుగులో తారురోడ్డు మెలికలు తిరిగి బుసలు కొడుతున్న తాచుపాములా మెరిసిపోతూంది. . ఆ బాటకి అంతం లేదు. ఎక్కడో శూన్యంలోంచి పుట్టి అనంతంలోకి పోతున్నట్లుంది ఆ బాట!

పైన గొడుగులా పరుచుకున్న ఆకాశం. . ఆ ఆకాశంలో అక్కడక్కడ నక్షత్రాలు—నిద్రలేక కాపలాకు వచ్చిన సైనికుల్లా!

చంద్రుడు మాత్రం చలికి భయపడి ఆకాశం వెనుక ఎక్కడో ముసుగెట్టుకు పడుకున్నాడు.

నున్నటి రోడ్డుమీద. . మెత్తని పరుపుల మీద కూర్చుని కారులో అలా పోతుంటే చెప్ప లేని ఏదో అనుభూతి. .

మనసు ఆఖరుపొరలకి అందీ అందకుండా. .

నక్షత్రాల చిరువెలుగులా.

అందీ అందని ఏదో జ్ఞాపకం . . ఏదో దిగులు...

అందరూ పసిపాపల్లా నిద్రాదేవి ఒడిలా నిద్ర పోయే వేళ దేవుడు పై నుంచి చూసి నవ్వు కుంటాడు కాబోలు!

ఈ విశాల విశ్వంలో ఇంత చిన్న భూమి ఎక్కడ? దాని మీద చీమలాంటి మనిషి ఎక్కడ?

పిచ్చి మానవుడు. . తన రాగాలూ, ద్వేషాలూ, ప్రేమలూ ఇవే శాశ్వత మనుకుంటాడు!

కారు చప్పుడు చేయకుండా రోడ్డు మీద సాగిపోతూంది.

ఆ నిశ్శబ్దంలో పక్కనున్న నీటికయ్యల్లోని కప్పల బెకబెకలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. వాటితో పోటీ పడుతూంది కీచురాళ్ళ రొద!

పదేళ్ళ క్రితం ఈ రోడ్డుమీదే హెరిన్ షివర్లే కారు మీద ఎన్నోసార్లు ప్రయాణం చేశాను కాని— ఇప్పటికీ, అప్పటికీ ఎంత తేడా!

అప్పుడు డ్రైవరు కారు నడుపుతుంటే నేనూ, నాన్నగారూ వెనుక సీట్లో కూర్చునే వాళ్ళం ఠీవిగా. ఒక్కొక్కప్పుడు అమ్మకూడా ఉండేది.

కాని, కాలంతోబాటే ఆ ఠీవీ, దర్పా కరిగి పోయాయి.

డ్రైవర్ని భరించే శక్తిలేక మాన్పించేశాను. మిన్నంటుతున్న హెరిన్ స్పేర్సు ఖర్చు భరించ లేక షివర్లే అమ్మేసి ఈ ఎంబాసిడర్ కొన్నాను. దీన్ని కూడా కొన్నాళ్ళకి అమ్మేయాలేమో!

రోజులు ఎంత చిత్రంగా మారిపోతున్నాయో

---

**అవధానుల విజయలక్ష్మి**

---

గుర్తు చెయ్యడానికి ఒక్క సంఘటన చాలు.

నా కప్పుడు పదహారేళ్ళు. త్రుళ్ళిపడే పచ్చి వయస్సు!

పూవు పిందెగా మారి, పిందె కాయగా మారని కసరు వయస్సు!

ఇంటినిండా నౌకర్లు. . గోడలకు నిలువెత్తు పటాలు. .. పాలరాతి గచ్చులు. . పందిరి మంచాలు. వైభవానికి మారుపేరు లాగుండేది ఆ భవనం. కొన్ని ఎకరాల స్థలంలో విస్తరించుకొన్న ఆ భవంతికి ముందు విశాలమైన పువ్వులతోట. .. వెనుక అంతకుమించే విశాలమైన పళ్ళతోట. ఇంద్ర భవనంలాంటి ఆ సంపదను భవించేది ఆ పూర్వ జమీందారు బాబొక్కడే!

ఆ జమీందారుబాబే నా నాన్న!

'పదహారేళ్ళ ప్రాయందాక ఆడపిల్లలు తండ్రిని ఆరాధిస్తారు. . తల్లి అనురాగంలో కరిగిపోతారు' అన్నది ఎంత వరకు నిజమో కాని, నా విషయంలో అక్షరాలా నిజమయింది.

తాను జయించలేని బలహీనతలు ఆ తండ్రిలో ఆ తండ్రిలో మచ్చుకైనా కనబడనప్పుడు ఆ ఆరాధన పదిరెట్లు పెరుగుతుంది.

తరచుగా సిగరెట్లు, పేకాట, అప్పుడప్పుడు ఒక చుక్క తాగడం—ఇవీ నాలోని బలహీనతలు.

వాటికి దుర్వ్యసనాలని లోకం పేరు పెట్టినా, ఆ రోజుల్లో అంతగా పట్టించుకొనే స్థితిలో లేదు నా మనస్సు.

కూలింగ్ గ్లాసెస్ పెట్టుకొని ఎండలో నడిచే

వాడికి హాయిగానే ఉన్నా, ప్రపంచమంతా మసగ్గా కనిపిస్తోంది. సంపద ఇచ్చిన అహంకారం నా కళ్ళకి కూలింగ్ గ్లాసెస్ తొడిగింది. అది కేవలం సంపద ఇచ్చిన అహంకారమైతే కాదు—దాన్లో నాచుట్టూ తిరిగే సంఘం పాలు కూడా కొంత ఉంది.

ఆ సంఘమే నన్నొక ఎత్తైన అరుగు మీద నిలబెట్టింది. ఆ అరుగు ఎంత ఎత్తైనదో అంత ఇరుకైనది కూడా! దానిమీద నుండి పడిననాడు నాశన మవుతాడని ఆ సంఘం నా కేనాడూ చెప్పలేదు.

పదహారు. .పదిహేడు. . పద్దెనిమిది—మూడేళ్ళు మూడు నిమిషాల్లా గడిచి పోయాయి. పందొమ్మిదో ఏడు నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది. అంతవరకు చవకబారు నవలల్లో చదివి ఆనందించే స్త్రీ సుఖం ఎలా ఉంటుందో తెలిసింది ఆ సంవత్సరం లోనే!

స్నేహితుల బలవంతానికి మనస్సులోని ఆరాటం తోడయి నన్ను వేశ్యా గృహానికి నడిపించింది.

ఎవ్వ రేమను కుంటారో నన్న భయం నా కేనాడూ లేదు.

కాని, నాన్న! నాన్న కీ విషయం తెలియ కూడదు!

నేను ఏదీ జరగకూడ దనుకున్నానో అదే జరిగింది!

ఆ రోజు నాన్నగారు నన్ను తనగదిలోకి పిలి పించు కున్నారు.

ఆయన మాట్లాడేది బహు తక్కువ. మాట్లాడిన నాలుగు మాటలూ సూటిగా మాట్లాడుతారు.

"రాజా! నీ వయస్సెంత?" తుపాను ముందరి ప్రశాంతతలా ప్రారంభమయింది సంభాషణ.

"పంథొమ్మిది!" తెల్లబోతూ చెప్పాను.

"వయస్సు ప్రకారం నువ్వింకా బాల్యాన్ని దాటి యవ్వనంలోకి అడుగు పెట్టలేదన్న విషయం తెలుసా?"

తలవంచు కున్నాను.

"నా వయస్సెంత?"

"తెలియదు." ఆశ్చర్యపోతూ చెప్పాను.

నలభై అయిదు. . ఈ వూర్లో అందరూ న న్నెలాంటి దృష్టితో చూస్తున్నారు?"

నాన్న నడుస్తుంటే అంతా పక్కకు తప్పు కుని నిల్చుంటారు. ఆడవాళ్ళు వినయంగా దూరంగా వెళ్ళిపోతారు. పిల్లలు కళ్ళు విప్పార్చుకు చూస్తారు. అదంతా ఆయన సంపదవల్ల సంపాదించిన గౌరవం కాదు. ప్రవర్తన వల్ల సంపాదించిన ఆస్తి.

మిమ్మల్ని ఈ వూర్లో అందరూ దేవుడిలా చూస్తారు" అన్నాను ధైర్యంగా.

"షటప్! అతిశయోక్తులు నాకు గిట్టవని తెలియదూ! ఈ వూళ్ళో నాకు ఇంతో ఇంతో గౌరవం ఉండంటే కారణమేమిటో తెలుసా! కేవలం డబ్బొక్కటే కాదని నీకు తెలుసు. ఈ నీ వయస్సులో నేను సిగరెట్ కాల్చలేదు. పేక ముక్కని ముట్టలేదు. ఆడదాని గురించి నీచంగా వూహించలేదు. అందుకే ఈ నలభై అయిదో ఏట ఇంత గౌరవంగా బతుకు తున్నాను. నీకు నిండా ఇరవై ఏళ్ళు నిండకుండానే స్త్రీ సుఖాన్ని ఆశించే స్థితికి వచ్చావు. ఇక నీ నలభై అయిదో ఏట ను వ్వెలా ఉంటావు? ఈ జమిందారీ శాశ్వతం కాదు. ఇప్పటికే ఇది కొంచెం కొంచెం హరించుకు పోతూంది. నీ వయస్సు పెరిగే సరికి పూర్తిగా హరించుకు పోయినా ఆశ్చర్య పడక్కరలేదు. అప్పుడు నిన్ను ముందుకి నడిపేవి ఈ వ్యసనాలు కాదు. నీ పరిశ్రమ! అప్పుడు నీ వ్యసనాల్ని కప్పిపెట్టడానికి ఏ సంపదా అడ్డురాదు. తెలిసిందా?" గంభీరమైన ఆ కంఠస్వరం కొద్ది క్షణాలపాటు ఆగింది.

కొన్నేళ్ళ తర్వాత ఆస్తులన్నీ హరించుకు పోగా, జమీందారీ అంతా కరిగిపోగా, వ్యసనాలకు బానిసనై జీవితంతో రాజీపడలేక ఏ చెట్టు కిందనో తప్పతాగి పడి ఉన్న నా రూపం నా కళ్ళముందు నిలిచింది. కంపించి పోయాను.

"నాన్నగారూ! ప్రామిస్ చేస్తున్నా —నన్ను క్షమించండి. ఇవాల్టి నుండి తాగను. కనీసం సిగరెట్టయినా ముట్టుకోను...మీకు మాట ఇస్తున్నా" అన్నాను ఆవేశంగా.

ప్రమాణాలు కాదు కావలసింది. నీ మీద నీకు నమ్మకముంటే చాలు."




"ఉంది... ఉంది...లేకపోయినా తెచ్చుకుంటాను" అన్నాను దృఢంగా. నాన్నగారి కిచ్చిన మాట ప్రకారం ఆనాటి నుండి కనీసం సిగరెట్టయినా కాల్చలేదు. మనస్సుకూ. శరీరానికీ జరిగిన తీవ్రమైన పోరాటంలో మనసే గెలిచింది.

• • • •

కారు ఒక్క కుదుపుతో ఆగిపోయింది. విసుగ్గా కారు దిగాను. అంతకన్నా విసురుగా డోర్ వేశాను.

ఆ శబ్దం మంచులా గడ్డ కట్టిన నిశ్శబ్దాన్ని ఛేదించింది. చలికి వేళ్ళు కొంకర్లు పోతున్నాయి. జేబులోంచి మఫ్లర్ తీసి చెవుల చుట్టూ బిగించాను.

తప్పదుమరి! బోనెట్ ఎత్తి టార్చిలైటుతో జాగ్రత్తగా పరీక్ష చేశాను. అన్నీ సరిగ్గానే ఉన్నాయి.

డిప్ స్టిక్ తీసి పెట్రోల్ లెవెల్ చూశాను.

అంతా ఖాళీ! ! ఒక్క చుక్క పెట్రోల్ లేదు!? బయల్దేరే ముందే నిండా నింపాను. ఇంకా సగం దూరమైనా రాలేదు. అదేలా సంభవం?

"మై గాడ్...లీకేజ్! టాంక్ కింద ఎక్కడో చిన్న కన్నం పడి ఉంటుంది. ఎలా జరిగిందో?"

అప్పటికే చలికి సన్నగా ఒంట్లో ఒణుకు ప్రారంభమయింది. ఏం చెయ్యాలిప్పుడు!

అది పల్లెటూరికి దారితేసే రోడ్డు. బయల్దేరిన దగ్గర్నుండి ఒక్క బండి అయినా ఎదురు పడలేదు. అసలు ఆ టైమ్‌లో వాహనాలేవీ ఆ రోడ్డు మీద తిరగవని తెలుసు!

కనీసం మనుష్యులు తిరిగే సమయం కూడా కాదు. పిశాచాలు ఆటలాడుకునే సమయం!

చుట్టూ పరికించి చూశాను. రోడ్డుకి రెండు వైపులా పొలాలే! నల్లకాగితంలా పరచుకున్నాయి విశాలంగా.

కారుకి దగ్గర్లోనే ఏదో చెట్టుంది. చీకట్లో అదేం చెట్టో తెలియడం లేదు. చీకటి ముద్ద లాగుంది!

దూరంగా నక్కల వూళలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. అద్దాలన్నీ బిగించి. . లైటు వెలిగించి సీట్లో కూల బడ్డాను. స్టీరింగ్ వీల్ మీద తల ఆన్చి కళ్ళు మూసుకున్నాను.

ఒంటరితనం! భయంకరమైన ఒంటరితనం! నా జీవితంలో ఎన్నడూ ఎరుగని ఒంటరితనం.

ఇప్పుడు ముందు కెలా వెళ్ళాలన్న సమస్య బుర్రని దొలిచేస్తుంటే, చుట్టూ ఉన్న చీకటి మనస్సును గుబులు పరుస్తూంటే, చలికి శరీరం మొద్దు బారిపోతుంటే...అలా కూర్చుండి పోయాను.

వెనుక సీట్లోంచి తీయని వాసన తేలివస్తూంది. అది విదేశాలలో తయారైన ఖరీదైన విస్కీ వాసన!

పదేళ్ళ క్రితమే మద్యపానానికి విడాకులు ఇచ్చినా .. నాకోసం కాక ఇతరుల కోసం ఇటువంటి పార్టీలు ఈయవలసి వచ్చేది.. ఈ సారి కూడా అటువంటి అవసరమే కలిగింది. కాని, ఈ సారి నేను పార్టీ ఈయవలసినది మా వూళ్ళో— నేను పుట్టి పెరిగిన వూళ్ళో! కొన్నాళ్ళ పాటు నన్ను అంధకారంలో ఉంచి తర్వాత వెలుగులోకి తెచ్చిన వూళ్ళో!

జమీందారీ వ్యవహారాల్లో కొన్ని లావాదేవీలు వచ్చాయి. ఉన్న కాస్త ఆస్తీ పూర్తిగా హరించుకు పోకుండా ఉండాలంటే కొందరు పెద్ద ఆఫీసర్లను మంచి చేసుకోక తప్పదు. అందుకే ఈ ప్రయత్నం! వెనక సీట్లోంచి వస్తూన్న విస్కీ వాసన అంతకంతకూ ఎక్కువవుతున్నట్లు భ్రాంతి!

ఎన్నాళ్ళో. ఎన్ని పార్టీల్లోనో ఎందరో బలవంత పెట్టినా చిరునవ్వుతో తిరస్కరించాను. అన్నాళ్ళు ఛాపించిన నిగ్రహం నెమ్మదిగా సడలి పోతూంది. మనస్సు పదేపదే ఆ మాట కావాలంటూంది! ఈ భయం. . ఈ దిగులు. . ఈ చలి.,. ఈ ఒంటరితనం దూరమవాలంటే మత్తు కావాలి.

నన్ను నేను మరిచిపోవాలి ... తప్పదు.

పది నిమిషాలసేపు మనస్సుకీ కోరికకీ జరిగిన పోటీలో మనస్సు చిత్తుగా ఓడిపోయింది. కోరిక గెలిచింది.

మాపుగంటలోపునే చలి నన్నొదిలి దూరంగా పారిపోయింది.

సమారమి పదేళ్ళ తర్వాత నాన్నగారికి చేసిన ప్రమాణం అతిక్రమించాను. నెమ్మదిగా సిప్ చేస్తున్నాను.

# యువత

## మీ సాహితీ సంపద

### నిర్వహణ : మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన సాహితీ సంపద సమాధానాలు

1. ముక్కుతిమ్మన. పారిజాతాపహరణంలో శ్రీకృష్ణుడు సత్యభామను బుజ్జగించడానికి ఎటూ పాలుపోక కాళ్ళకు మొక్కినప్పుడు ఆమె వామ పాదంతో ఆయన తలను తొలగద్రోసింది అని వర్ణిస్తూ.
2. దామెర్ల రామారావు. తలిశెట్టి రామారావు.
3. తిరుపతి వేంకటేశ్వరుడు.
4. అల్లసాని పెద్దనగారిది.
5. 1956 వ సంవత్సరం నవంబర్ 1 వ తేదీన. నీలం సంజీవరెడ్డి.
6. విశ్వనాథ సత్యనారాయణ.
7. గుంటూరు శేషేంద్రశర్మ. ఆదిశేషుడి పేరు పెట్టుకోవడమే!
8. శ్రీరంగం శ్రీనివాసరావు.
9. నేరెళ్ళ వేణుమాధవ్.
10. భద్రాచలం.

## 15

### ప్రశ్నలు

1. పుట్టపర్తి ఇంటి పేరిట బహు భాషా కోవిదుడైన మహాకవి?
2. శివ భారతం రచయిత?
3. శ్రీనాథుడు పాపం కొలుకు పుచ్చుకుని మోసపోయిన వూరిపేరేమిటి? గుత్త ద్రవ్యంగా ఎంత మొత్తం చెల్లించాల్సి వచ్చి ఆయన బాధపడ్డారు?
4. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి స్వీయ చరిత్రం పేరు?
5. సిరిసిరి మువ్వ పద్యాలు, కూనలమ్మ పదాలూ రచించిన మామా అల్లుళ్ళు?
6. తెలుగులో పేరడీ రచయితల నిద్దరిని చెప్పండి?
7. "ఏ నిన్ను మామ యనియెడి దానికి దగనిమ్ము భారతీ కన్యక" అని ఎవరు, ఎవరితో అన్నారు?
8. రంగనాథ రామాయణంలో రావణాసురుడి కోడలు పేరుంది? ఏమిటో చెప్పండి?
9. "ఏమి దిని సెపితివి కపితము" అని ఎవరిని, ఎవరు వెక్కిరించారు?
10. మొల్ల అనే కవయిత్రి రచించిన గ్రంథం?

**సమాధానాలు వచ్చే సంచికలో**

ఇంతలో దూరంగా చీకట్లో ఏదో మినుకు మినుకుమంటూ కనిపించింది!

అది ఆ చీకట్లో వూగుతూ తూగుతూ దగ్గర వస్తూంది. మిణుకు మిణుకు మంటున్న ఆ కాంతి దగ్గరై క్రమంగా చిన్న దీపం రూపం దాల్చింది. టకటక లాడుతున్న గుండెతో అటువైపే చూస్తున్నాను.

ఆ దీపం దగ్గరైన కొద్దీ ఆ దీపాన్ని తెచ్చిన ఆకారం కూడా రూపం దాల్చసాగింది.

అంత చలిలోనూ నుదిటిమీద చెమటలు పట్టాయి. కాళ్ళలో సన్నగా వణుకు ప్రారంభమయింది.

ఆ ఆకారం ఇంకా దగ్గరికి వచ్చింది. .. చేతి వేళ్ళు స్టీరింగ్ వీల్‌మీద బిగుసుకున్నాయి.

అతను రోడ్డు ఎక్కాడు, లాంతరు వెలుగులో స్పష్టంగా కనిపిస్తున్నాడిప్పుడు.

నల్లటి జీడిపిక్క రంగు శరీరం. . . లోతుకు పోయిన కళ్ళు. . నెరిసినతలం. . పీక్కుపోయిన మొహం. . మోకాళ్ళపైకి ఎత్తి కట్టిన పంచ... భుజంచుట్టూ కప్పుకున్న గొంగళి. .

ఆ వాతావరణంలో ఆ ముసలితాత ఆకారం ఒక్కక్షణం నా్మాత్రమే భయం గొల్పింది. ఆ తర్వాత ఆ పరిస్థితుల్లో నాకు తోడుగా మరో మనిషి ఉన్నాడన్న వూహ అంతకుముందు పడ్డ భయాలన్నిటినీ కూడా తొలగించింది.

"ఓరు బాబు మీరు. . ? ఈడ కారాపేసి· నారేంటి?"

నా పరిస్థితిఅంతా క్లుప్తంగా చెప్పాను మాటలు తడబడుతుండగా.

"ఈ కాల్లో మీ లొక్కరూ ఎంతసేపని కూకుంటారు, బాబూ! నాతో రండి... మా గుడిసెకు పోదాం. . ఈ రేతిరి అడనే తొంగుదురు గాని. "

ఒక్క క్షణం సందేహించాను. కాని, ఈ చలిలో ఒంటరిగా గడ్డ కట్టుకు కూర్చోడం కంటే అతని వెంట వెళ్ళడమే మేలనిపించింది.

అతను లాంతరు పట్టుకు ముందు నడుస్తూంటే నేను వెనుకనే బయల్దేరాను.

అతను గట్లమ్మట అతి సులువుగా నడిచేస్తుంటే నేను అతి జాగ్రత్తగా నడుస్తున్నాను.

ఒళ్ళు తూలుతూంది! మెదడు మొద్దుబారి పోతూంది. . ఎటువైపు వెళ్తున్నదీ తెలియడం లేదు. కేవలం అతని లాంతరు మీదనే దృష్టి నిలిపి నడుస్తున్నాను.

"మీలాంటోళ్ళు మా గుడిసెల్లో ఉండలేరు, బాబూ! అయినా తప్పదు కదా!" అన్నాడు నడుస్తూనే.

"ఫర్వాలేదు, తాతా! ఆ మాత్రం గడుపుకోగలను."

ఆ తర్వాత అతనేం మాట్లాడలేదు. అతను నిశ్శబ్దంగా ముందుకు సాగిపోతుంటే నేను వెంబడించాను. ఆ నిశ్శబ్దంలో నా బూటు కాళ్ళ శబ్దం మాత్రం వినిపిస్తోంది. అప్పుడప్పుడు పొలాల మధ్య నీటిగుంటల్లోంచి కప్పలు బెకబెక మంటున్నాయి.

అతని చేతిలోని లాంతరు అటు ఇటు వూగుతూంది. అలా వూగినప్పుడు గట్టుకి రెండు వైపులా ఉన్నవి మొక్కజొన్న పొలాలని పోల్చుకో గలిగాను.

హఠాత్తుగా నామనస్సులో మెదిలిన ఏదో వూహతో నరాలన్నీ బిగుసు కున్నాయి.

అసలు ఈ తాతకి ఇంత రాత్రివేళ లాంతరు పట్టుకు ఇక్కడికి రావలసిన అవసరమేమిటి?! నే నిక్కడ ఉంటానని అతని కెలా తెలిసింది!

నా మనస్సులోని వూహ తెలిసినట్లే అతను జవాబు చెప్పాడు. "ఇక్కడి పొలాలన్నింటికీ నేను కాపలావాడిని, బాబూ! రోజూ రాత్రేళ పొలం మద్దిలో మంచె మీద కూకొని కాపలా కాయడమే, బాబూ, నాపని. ఆ పొలంలోనే నా కో గుడిసె కూడ ఏయించినారు బుగతగోరు. అడ మంచెమీద కూకుంటే రోడ్డు మీద తిరిగే బండ్లన్నీ కనిపిత్తాయి. ఇయాల కూడ అట్నాగే మంచె మీద కూకొని చూత్తుంటే మీ కారు లైట్లు కనిపించినయి. ఎప్పుడోకాని ఈ రోడ్డు మీదికి కార్లు రావు, బాబూ! పగటి పూట ఒక బస్సు వస్తాదంతే! ఇంత రాత్రేళ ఓరొచ్చినారబ్బా అనుకొన్నా.


ఉచితం! ఉచితం!! ఉచితం!!

## తెల్ల మచ్చలు

మీరు తెల్లమచ్చలు లేదా ఇతర చర్మవ్యాధులతో బాధపడుతున్నట్లయితే ఏ మాత్రమూ ఆందోళన చెందనక్కర లేదు. ధర లేకుండానే రెండు ఫియాల్స్ పూతమందు 'విజయ్ బూటీ'' కి ఆర్డర్ ఇచ్చి కేవలం ఐదు రోజుల్లోనే ప్రయోజనం పొందండి. వ్యాధి పూర్తి వివరాలు వ్రాయండి.

## నెరిసిన వెంట్రుకలు

మేము ఎక్కువగా ప్రశంసించదలచుకోలేదు. మా ఆయుర్వేద "కేశకాంతి" తలనూనె వెంట్రుకలు నెరవడాన్ని అరికట్టి తెల్ల వెంట్రుకలను నల్ల పరుస్తుంది. ధర ఒక ఫియాల్ రూ. 14/— 3 ఫియాల్స్ రూ. 42/— ఒకేసారి 3 ఫియాల్స్‌కు ఆర్డర్ ఇస్తే ఒక ఫియాల్ ఉచితం.

ఇంగ్లీషు భాషలోనే వ్రాయండి.

**VAIDYA B. H. MATHUR (B.H. 5)**
**P.O:- Katri Sarai (Gaya)**



## చౌకరకం బ్రాండ్‌లకు వెళ్ళకండి అత్యుత్తమ నాణ్యతను పొందండి ఎలక్ట్రానిక్స్‌లో అద్భుతం



అమ్మకం పన్ను, పోస్టేజీతో సహా రూ. 165/—ల టోకుధరకు ఉచిత బంగారు చేతి గడియారం గొలుసు మరియు 2 సంవత్సరాల గ్యారంటీతో పాటు 'మ్యాజిక్ లైట్ మోడల్ ఎల్—82తో టూ ఇన్ వన్ బ్యాండ్'' నేషనల్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ మీది కాగలదు. 30 రోజులలోపల ఆమోదించబడక పోతే డబ్బు వాపసు చేయబడుతుంది.

**JAPAN ELECTRONICS (WAP)**
**P.O. Atrauli, ALIGARH (U.P.)**

ఇంతలో తమరి కా రాగిపోనాది. ఎంత సేపయినా కదలకపోయె తాలికి ఏటయిపోనాదోనని లగెత్తుకొచ్చినా.'' ఆ నిశ్శబ్దంలో అతని మాటలు సరిగ్గా వాయించడం రాని వాడి చావు బాజాల్లా ఉన్నాయి.

''మాది హైదరాబాదు తాతా! ఇక్కడికి దగ్గర్లోనే మా సొంత వూరుంది. ఒక అర్జంటు పని మీద అక్కడికి వెళ్తున్నా. ఎప్పుడో పదేళ్ళ క్రితం ఆ వూరు వదిలివెళ్ళాం. మళ్ళా ఇదే వెళ్ళడం'' అని చెవుతుంటే ఎవరో దారినపోయే దానయ్యకి ఇవన్నీ చెప్పడం అనవసరం అనిపించే చెప్పడం ఆపేశాను.

కాని, ఆలోచనలు మాత్రం ఆగిపోడంలేదు. ఏవేవో దృశ్యాలు మనస్సులో కదులుతూనే ఉన్నాయి.

ఆ నక్షత్రాల చిరువెలుగులో.. నీడలా కదిలిపోతున్న అతని వెనకే తాగిన మత్తులో..అడుగులు తడబడుతుంటే నడుస్తున్న నాకు నాన్నగారి రూపమే పదేపదే మనస్సులో మెదులుతూంది. నాన్న మొహం! ఈ లోకాన్నే శాశ్వతంగా విడిచి పోయిన రోజు నాన్న మొహం!

రక్తపు మడుగులో నాన్న, చివరి క్షణాల్లో ఆ మొహంలో ఎందుకో తెలియని పశ్చాత్తాపం.

ఎందుకీ అర్ధరాత్రి పదేపదే నాన్న రూపం నన్నిలా వెంటాడుతూంది?

''రండి బాబూ! రండి! ఇదే నా గుడిసె.''

అతని మాటలతో ఈ లోకంలోకి వచ్చాను. చుట్టూ పొలాలే కాబోలు నల్లని తివాచీ పరిచినట్లున్నాయి. అక్కడక్కడ గడ్డి మేటలు చలికి ముసుగెట్టు క్కూర్చున్న దెయ్యాప్పిల్లల్లాగున్నాయి. చుట్టుపక్కల ఒక మైలు పరిధిలో ఒక్క గుడిసైనా ఉన్నట్లు లేదు. ఎక్కడా చిన్న గుడ్డి దీపపు వెలుగు కూడా కనపడ్డం లేదు. అతని చేతిలో లాంతరు వెలుగు మాత్రం కింద నేల మీద గుండ్రంగా పరుచుకునుంది! ఆ వెలుగులో అతని కాళ్ళు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

నల్లగా, మోటుగా, దట్టంగా పెరిగిన వెంట్రుకలతో, ఎన్నో ఏళ్ళ అనుభవాల్ని మోసి మోసి మరి భరించలేని కాళ్ళలా ఉన్నాయి అవి!

అతను గుడిసె తలుపు తెరిచాడు.

అది ఆపదలో ఉన్న వాడు హృదయ విదారకంగా ఏడ్చినట్లు పెద్ద శబ్దం చేస్తూ తెరుచుకుంది.

ఆ నీరవ నిశ్శబ్దంలో ఆ శబ్దం అలలుగా పైకి లేచి దిగంతాలను దాటి, ఆకాశపు టంచుల్ని తాకి అక్కడ నిశ్చలంగా నిలిచింది.

''ఎవరూ?'' లోపలి నుంచి సన్నని గొంతుక!

ఆ గొంతులో నిస్పృహ అలసట పోటీ పడుతున్నాయి.

''నేనేనమ్మా. తొంగో'' అన్నా డతను.

గుడిసె లోపలికి నడిచాను. మధ్యలో తడికె అడ్డం పెట్టి రెండు భాగాలుగా చేశారు. అవతలి గది బహుశః వంటిల్లయి ఉంటుంది. అక్కడినుండి చిన్న బుడ్డి దీపం వెలుగు తడికె సందుల్లోంచి పడుతూంది.

# చిత్రమైన అనుభవాలు

## స్వప్న వైద్యం

ఒకానొక పుస్తకాన్ని అర్ధరాత్రి వరకు ఏకబిగిన చదివి పూర్తిచేసి పడుకున్న తరవాత ఒక వింతకల ప్రారంభమైంది. తెల్లని గుర్రాన్నెక్కిన ఒక పండు ముసలిది బంగారు బెత్తంతో నన్ను తట్టిలేపి ఉర్దూ భాషలో—'నీ పెన్నాళ్ళకైనా నే నడచిన బాటనే నడవాలి' అని అదృశ్యుడయ్యేసరికి మెలకువ వచ్చింది. ఆ రోజు మొదలు నెలలో రెండు మూడు సార్లు అదే స్వప్నం వచ్చింది.

వృత్తిరీత్యా ఆయుర్వేద వైద్యుడిని అవటంవల్ల కొన్నిసార్లు సీరియస్ కేసులకై నిద్ర మానడం రివాజు. అలాగా నిద్రపట్టినప్పుడు కొన్ని క్లిష్టమైన వ్యాధులకు చికిత్సా మార్గాన్ని అదే వృద్ధవ్యక్తి తెలియజేయడం జరిగింది. చికిత్స ఫలించింది. ఆ విధంగా స్వప్నదత్తమైన వైద్యం అబార్షన్ ట్రీట్‌మెంట్ పాము విషానికి విరుగుడు ఉన్నాయి. జలస్తంభనకై ఒక మంత్రం చెప్పారు గాని, అది గుర్తులేదు.

ఇంతకంటే మరో ముఖ్యమైన సంగతి. ప్రతి అమావాస్య రాత్రి చీకటిలో ఉన్న వ్యక్తుల నుదుటిపై అంతుబట్టని అక్షరాలు మిణుగురు పురుగుల్లా మెరుస్తాయి. ఏ వ్యక్తి పేరునైనా పదకొండు మార్లు అనుకొని పడుకుంటే ఆ వ్యక్తి నొసటి అక్షరాలు మాత్రం నా కంటికి గోచరమైనట్లు ఉంటుంది.

తెల్లవారితే జరగబోయే శుభా శుభ ఫలితాలు స్వప్నంలోనే అప్పుడప్పుడూ తెలిసేవి.

గతంలో దివిసీమను సర్వం జలప్రళయంచేసిన తుఫాన్ గురించి వారం ముందుగానే తెలిసి నా స్నేహితునితో 'ఈ వారంలో భయంకరమైన ప్రళయం వస్తుంది. చాలా ఘోరమైన పరిస్థితి రావచ్చు'' అని చెప్పాను. ఆ ప్రళయం రానే వచ్చింది. సర్వం బీభత్సం చేయునూ చేసింది. ఖచ్చితంగా నా మనసుకు తోచింది యదార్థమవుతుంది.

అదే విధంగా ఈ రోజు ఫలానా వూరి నుంచి రోగులు వస్తారనిపించేది. సరిగ్గా ఆ సాయంకాలం లోగా అదే వూరి నుంచి ఎవరైనా కొందరు వచ్చేవారు. ఒక రోజున వేగంగా వెళుతున్న జీపునుచూసి 'పాప.' అన్నాను. నా ప్రక్కనున్న వ్యక్తి 'క్యాహై?' అన్నాడు. ''వో క్యా హోతాకీ?!'' అన్నాను. మరో పదినిముషాలకే మేకను తప్పించుకోబోయిన జీపు తల్లక్రిందులై అందరూ పోయారనే వార్త వచ్చింది. ఎందుకన్నానా అనిపించింది.

1974 లో యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటన. గద్వాల్‌కు చాలా అవసరమైన పని ఉండి వెళ్ళాను. మధ్యాహ్నం భోజనానంతరం—''ఈ రోజు వర్షం రావచ్చు'' అన్నాను. అందరూ ఆశ్చర్య పోయారు. ''మార్చి ఎండల్లో వర్షాలా? బావులే పాతాళ గంగలైనాయి. ఇక వర్షా లెక్కడివయ్యా'' అన్నారు. తెల్లవారి లేచేసరికి ఎటు చూసినా నీటి మడుగులే.

**ఆర్. కె. బిజ్జల**

## రామకృష్ణ దర్శనం

డాక్టర్ కె. వి. కృష్ణ కుమారి గారు తమ అనుభవాన్ని గురించి రాస్తూ, రామకృష్ణ పరమహంస ప్రస్తావన చేయడం నాకు ప్రేరణ కలిగించి, ఈ లేఖను రాయించింది.

శ్రీకాకుళం జిల్లాలోని చెట్లతాండ్ర గ్రామంలో దాదాపు ఇరవై సంవత్సరాల కిందట రామకృష్ణాశ్రమంలో పరమహంస పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొన్నాము. ఇది అప్పటి అనుభవం.

కలకత్తా నుంచి మేము ఆ విగ్రహాన్ని తెప్పించడం మొదలు ప్రతిష్ఠ వరకు అన్నీ విచిత్రాలే జరిగాయి.

విగ్రహాన్ని నా సోదరుడు శ్రీ సత్యనారాయణ కలకత్తా నుంచి జనతా ఎక్స్‌ప్రెస్‌లో తీసుకు రావలసి ఉంది. మేము ఎడ్లబండి కట్టుకొని నౌపడ స్టేషనుకు వెళ్ళాము. రైలు పన్నెండు గంటలు ఆలస్యంగా వచ్చింది. అందులో నుంచి దిగిన మా సోదరుడూ, ఇతర ప్రయాణికులు విగ్రహాన్ని దించిన తరవాత సాగిలి మొక్కారు. ఆలస్యానికి కారణ మడిగితే—మా సోదరుడు వివరంగా చెప్పాడు—తమ రైలుకు ఒక పెద్ద ప్రమాదం తప్పిపోయిందని.

జనతా ఎక్స్‌ప్రెస్, ఎదురుగా అదే లైనుపై వస్తున్న ఒక గూడ్సు రైలూ రెండిటి డ్రైవర్లూ సడెన్ బ్రేకు వేయడం వల్ల మూడు గజాల ఎడంగా ఆగిపోయాయట. అది రామకృష్ణుని మహిమేనని ప్రయాణికులకు నమ్మకం కలిగింది.

విగ్రహాన్ని ఎడ్లబండిపైకి ఎక్కించుకొని మా గ్రామానికి వస్తుంటే, మేఘాలు కమ్ముకుని, ఉరుములు మెరుపులతో వర్షం వచ్చింది. వేకువ జాము కావడం వల్ల అసలే చీకటిగా ఉంది. మేము బండిని ఒక చెట్టు కింద ఆపుకొన్నాము. ఆ చెట్టుపై పిడుగు పడి, చెట్టు కూలిపోయింది. ఇంత ప్రమాదంలోనూ మాకు ఎలాంటి హాని అప్పటినుంచి మా బాబుకి జబ్బుచేసినా మా ఆవిడ కల గురించి అడుగుతుంది.

మన రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు కూడా ఇలాగే జరిగింది. ఇప్పుడు మంత్రిగా ఉన్న ఒక మిత్రుడు నక్కాన ప్రచారం చేస్తున్న రోజు అవి. ఒక రాత్రి ఒకానొక గ్రామంలో నిద్రించినప్పుడు కల వచ్చింది. మేము ఎవరికోసం ప్రచారం చేస్తున్నామో ఆయనన క్షేమ. తిరుపతి విమానాశ్రయంలో ఘన స్వాగత మిస్తున్నట్టు. అలాగే జరిగింది కొన్నాళ్ళకు.

**—డాక్టర్ భాస్కర్ నాయుడు.**

"అలా కూకోండి, బాబూ!" కోటు విప్పి పక్కనున్న దండెం మీద పడేసి మంచం మీద కూర్చున్నా బూట్లు విప్పుకుంటూ.

"ఏడిఏడిగా టీపెట్టే ఇయ్యమంటారేటి బాబూ? సలి దెబ్బతో ఎగిరిపొద్ది."

"అలాగే" అన్నాను సందేహిస్తూనే.

"మరి పాలు నేవు బాబూ! ఉత్త డికాక్షనే తాగాల. మా లాటోళ్ళ కాడ ఆయ్యే ఉంటాయి."

ఆ క్షణంలో నాకు అదే అమృతంలా తోచింది.

"ఫరవాలేదు. తాతా! ఏదైనా సరే కాస్త వేడిగా ఉంటే చాలు!"

"అట్టాగే! బాబూ."

అతను ఆ చిన్న గదిలోకి వెళ్ళాడు.

"రత్తి! లెయ్యే. ఆ బాబుగోరికి కూసిని టీ నీళ్ళు పెట్టియ్యాల!"

లోపల గాజులు గలగల మన్నాయి. ఆ వెనకే సన్నని నిట్టూర్పుకూడా వినిపించింది.

మరి కాస్సేపట్లోనే అగ్గిపుల్ల గీసిన శబ్దం. పుల్లలు భగ్గుమన్న చప్పుడు! కర్రలు కణకణా మండుతున్నట్లున్నాయి. ఆ మంటల వెలుగులో ఎదుటి గోడపై వాళ్ళిద్దరి నీడలూ పడి వూగుతున్నాయి పిశాచాల నృత్యంలా.

ఆ వెనకే గిన్నెల చప్పుడు నృత్యానికి అనుగుణంగా డప్పుల మోతలా! గోడ మీది ఆ నీడని బట్టి ఆమె ఆకారాన్ని పోల్చుకో ప్రయత్నించాను. కాని అది స్పష్టంగా లేదు. పైగా విపరీతమయిన కదలికలు! కాస్సేపటికి ఆ తాత పైకొచ్చాడు. వచ్చి మంచం పక్కనే నేల మీద చతికిల బడ్డాడు.

"నా కూతురు బాబూ! తల్లి లేని బిడ్డ! అందుకే కంటికి రెప్పలా చూసుకుంటున్నా."

"తల్లెప్పుడు పోయిందీ?"

"దాని పుటక తల్లి సావు ఒక్కసారే బాబూ! అందుకే నా ఆరోపేణం బాబూ ఇది! చిన్నప్పటి నుండి కట్టమంటే ఏటో తెలియకుంటే పెంచినా".

"అయ్యా! టీ పెట్టేసినా!" ఇందాకటి గొంతే అతి మృదువుగా వినిపించింది.

"ఫర్వాలేదు నెయ్యే! ఈడకే అట్టుకురా!"

మెత్తని చప్పుడుతో నెమ్మదిగా నడిచి వచ్చింది. ఆమె చేతిలోని సిల్వరు గ్లాసు అందుకుని నా చేతికందించాడు తాత.

రత్తి నిజంగా రత్నమే! నల్లని రత్నం! ఆ ఒంటి నిగనిగతనం ఆ లాంతరు వెలుగులోకూడా తెలుస్తూంది ఎక్కడి ఒంపు లక్కడ అమర్చిన శరీరపు సొంపుతో పోటీ పడుతూంది. మొహం లోని అందం! చెంపకు చారడేసి ఉన్న ఆ కళ్ళు ఎంతో అలిసి నట్లున్నాయి. తల రేగిడుంది. చీర అస్తవ్యస్తంగా ఉంది. నుదుటి కుంకుమ చెదిరి నుదురంతా ఆక్రమించింది.

వచ్చినంత నిశ్శబ్దంగానూ ఆమె లోపలికి నడిచింది.

టీ తాగి నేను పక్కమీద కొరిగాను.

తాత కిందనే ఒక చింకి చాప పరచుకుని బొంత కప్పుకుని పడుకున్నాడు. కాస్సేపట్లోనే చిన్నగుర్రుతో అతను నిద్రలో కొరిగాడు. వేడివేడి టీ డికాక్షన్ చలిని చాలా వరకు దూరం చేసింది. తాగిన మత్తుని పూర్తిగా వదల గొట్టింది. కాని నిద్రాదేవిని మాత్రం దగ్గరకు రానీయకుండా చేసింది.

తాత గుర్రు క్రమంగా ఉచ్ఛ్వాస నిశ్వాసల్లోకి దిగింది. లోపల ఆమెకూడా నిద్ర రాక పొర్లుతూం దనడానికి నిదర్శనంగా ఉండుండి గాజుల చప్పుడు వినిపిస్తూంది. ఎక్కడినుండో నక్కల ఊళలు వినిపిస్తున్నాయి. కాని అవి నక్కల వూళలు కావేమో!

నిమిషాలు గంటల్లా గడుస్తున్నాయి. ఎన్నో గంటలు గడిచాయి. అనుకున్న తరవాత వాచీ చూసుకున్నాను.

నేను వచ్చి అరగంటయింది.

ఈ గుడిసెలో ఈ చలిలో నిద్ర పట్టడం అసంభవం. అలాగని తెల్లారేదాక ఈ మంచం మీద వెల్లికిలా పడుకుని పైకప్పు కేసి చూస్తూ గడపడమూ అసంభవమే.

ఎటువంటి పరిస్థితుల్లో ఇరుక్కున్నాను నేను! పుట్టి, బుద్దెరిగి ఏళ్ళదాక పెరిగిన వూళ్ళో హాయిగా ఒక రెండు రోజులు గడుపుతా మనుకున్నాను. కాని మధ్య దారిలో ఒక చిన్న గుడిసెలో ఒక కుక్కి మంచం మీద గుడ్డి లాంతరు వెలుగులో పడుకోవాలని వూహించనైనా లేదు.

తాగిన నిషా తగ్గిన తరవాత మళ్ళీ వూహలు!




ఆవే వూహలు? నాన్న రూపం. ఆఖరుసారిగా నేను చూసిన నాన్న రూపం!

రక్తం. ఎర్రని రక్తం!

నాన్న చుట్టూ రక్తం! చిక్కటి రక్తం!

అబ్బ! ఈ దృశ్యం ఎందుకు నన్నిలా పదేపదే వెంటాడుతూంది? ఎంత సేపీ అలజడిని భరించాలి?

"ఈ గుడిసె, ఈ మంచం చలి నాపేమిగా లేవు. ఈ మంచం మీద నన్ను హాంట్ చేస్తున్న ఆలోచనలలో నిద్ర లేక దొర్లడం కన్నా కాస్సేపు బయట తిరిగి వస్తే?

ఈ ఆలోచనతో కాస్త బల మొచ్చింది!

లేచి ఇందాక దండెం మీద పడేసిన కోటు తీసి తొడుక్కున్నాను. చెవులకి మఫ్లరు చుట్టుకున్నాను.

తలుపు తీసి బయటికొచ్చాను. కీచుమన్న తలుపు చప్పుడుకి తాత అటునుంచి ఇటు వత్తిగిల్లాడు. లోపల రత్తి కూడా ఆ పనే చేసినట్లుంది—గాజులు గలగలమన్నాయి.

బయటికీ లోపలికీ చలిలో తేడా ఏమీలేదు. చుట్టూ చూశాను. చిక్కటి చీకటితప్ప మరేం లేదు. దగ్గర్లోనే మంచెమాత్రం అస్పష్టంగా కనిపిస్తోంది. జాగ్రత్తగా అడుగులు వేస్తూ ఆ మంచె దగ్గరకు నడిచాను. ఎత్తుగా ఉంది! ఆ మంచెమీద ఎక్కి కూర్చోవాలన్న కోరిక బలంగా కలిగింది.

జేబులోంచి టార్చ్‌లైట్ తీసి వెలిగించాను.

కాని ఆ మంచె ఎక్కడం అంత సులభంగా కనపడలేదు. ఒక చేతిలో టార్చ్‌లైట్‌తో అతి ప్రయాసతో ఎక్కగలిగాను. దూరంగా గుడిసె లోంచి గుడ్డిలాంతరు వెలుగు పడుతోంది. చీకట్లో ఆ గుడిసె నీలి సముద్రంలో చిన్న తెప్పలాగుంది.

చలిగా ఉన్న ఆకాశంలోని నక్షత్రాలని చూస్తూ ఇలా కూర్చోడం హాయిగా ఉంది. నన్ను వెంటాడిన ఆ ఆలోచనలు ఆ నక్షత్రాల్లో ఎప్పుడో కరిగిపోయాయి. గాని ఇంకేవేవో వూహలు...ఇంకెవరివో రూపాలు.

పెళ్ళికి ముందు నేను వూహించిన ఎందరో సుందరాంగుల రూపాలు! పెళ్ళి తర్వాత నా రాధలోని సౌందర్యాలు!

శరీరం వెచ్చదనం కావాలంటోంది... హాయినిచ్చే వెచ్చదనం!

కీచుమన్న శబ్దంతో ఈ లోకంలోకి వచ్చాను. గుడిసె తలుపు తెరుచుకొంది. నీడలాంటి ఆకారం బయటికొచ్చింది. కొన్ని క్షణాల్లోనే ఆ ఆకారం రత్తిదని పోల్చుకొన్నాను. ఆమె గుడిసెకు దూరంగా వెళ్ళి చీకట్లో కలిసిపోయింది.

ఇంత రాత్రిపూట...ఇంత చలిలో ఆమె ఎక్కడి కెళ్తోందో? తర్వాత నాకా విషయం స్ఫురించింది. పెద్దిళ్ళలో లాగ అవసరాలు తీర్చుకొనే ఏర్పాట్లు ఇటల్లె ఉండవుగా!

మరో రెండు నిమిషాల్లో ఆమె ఆకారం గుడిసె దగ్గరకు నడిచింది. గుడిసె తలుపు దగ్గర రెండు క్షణాలు నిలిచింది. లోపలికి రెండడుగులు వేసి బయటి కొచ్చింది. ఇదంతా ఆ గుడ్డి దీపపు వెలుగులో నాకు కనిపిస్తూనే ఉంది.

ఆమె అటూ ఇటూ పరికించి చూసి మంచె వైపు నడవ సాగింది. నేను కళ్ళు విప్పార్చుకుని ఆమెనే చూస్తున్నాను.

ఆమె నన్ను సమీపించింది.

"ఇక్కడ కూర్చున్నారేటి బాబుగోరూ? ఇంత రేతిరేళ ఎక్కడికి పోయినా రాబ్బా అనుకుంటుండా!" అతి మృదువుగా వినిపించింది.

అంత కోమలమైన కంఠం నుండి అటువంటి మోటు భాష వస్తుంటే అదోలా అనిపించింది.

"నిద్ర పట్టకపోతే ఇలా వచ్చి కూర్చున్నా." జవాబు చెప్పాలని లేకపోయినా చెప్పాను.

"ఇంత సలిలో ఇట్టా కూకోడం మంచిది కాదు బాబుగోరూ! గుడిసెలో కొచ్చేయండి."

"ఇంట్లోనూ బయటా ఒక్కలాగే ఉన్నప్పుడు ఎక్కడుంటే నేం!"

"మాదే తప్పు బాబూ! మీ లాంటి పెద్దింటోళ్ళు అటువంటి సులక మంచాల మీన పడుకో లేరని తెలిసినా అట్టా చేశాడు మా అయ్య. రండి బాబుగోరూ! ఇంకోబొంత ఇత్తా—కప్పుకుని తొంగుందురు గాని."

దారిన పోయే ఎవరో అనామకుడి మీద ఆమె కెందుకింత శ్రద్ధో అర్థం కాలేదు. ఆమె మాటలకు లొంగకుండా ఉండలేక పోయాను. ఎక్కడమైతే కష్టపడి ఎక్కాను గాని ఆ మంచె దిగడం మాత్రం అసాధ్యమేమో అనిపించింది. ఆ మంచె ఆకాశమంత ఎత్తు ఎదిగి పోయి నట్లు అనుభూతి.

ఒకటి. రెండు. మూడు నిమిషాలు గడిచి పోయాయి.

నా ప్రయత్నాలు సఫలం కాలేదు. ఆమె సన్నగా నవ్వినట్లు వినిపించింది. అందమైన ఆ మొహంలోకి ఆ నవ్వు ఇంకెన్ని అందాల్ని తెచ్చిందో చూడాలనిపించింది. అంతవరకు చేతిలో వెలుగుతున్న టార్చిలైటును ఆమె మొహం మీదికి ఫోకస్ చేశాను. వెలుగు మొహంమీద పడగానే ఆమె కళ్ళు టపటప లాడించింది. మొహం పక్కకు తిప్పుకుంది. అలా తల పక్కకు తిప్పుకుంటున్నప్పుడు ఆ కళ్ళలోని మెరుపు నన్ను కలవర పెట్టింది.

"దిగలేక పోతున్నారా బాబుగోరూ! చేయందిస్తా దిగండి."

ఆమె నిర్భయంగానే చేయందించింది. నేను మాత్రం తటపటాయిస్తూ అందుకున్నాను. అందుకుని ఒక్క వూపుతో కిదికి దూకాను. అలాదూకడంలో తూలి పడబోయి నిలదొక్కుకో లేక ఆమెను పొదివి పట్టుకున్నాను.

అంతవరకు నాలో కొద్ది కొద్దిగా మేల్కొంటున్న పశుత్వం పూర్తిగా నిద్ర లేచింది. కొద్ది క్షణాల్లోనే అదుపు తప్పి పిచ్చిగా గంతులు వేయసాగింది. ఆమెనలా పొదివి పట్టుకున్న నేను మరి విడువలేదు! మరింత గట్టిగా నా కౌగిట్లో బిగించాను.

ఆమె గింజుకుంది. బతిమాలుకుంది. కంట నీరు

ఇంటింటా ఉండదగిన
అందరూ చదవదగిన బుక్స్

రుచిగా, శుచిగా, చవుకగా, త్వరగా చేసుకొనే రకరకాల నాన్ వెజిటేరియన్ వంటకాల (అనేక కొత్త వంటకాలతో) కూర్పుతో మరల వెలువడింది.

బి. లక్ష్మీప్రసన్నం
——— పలావ్ కుర్మా వగైరా వంటకాలు_12.50

అందంగా ఆరోగ్యంగా వుండాలంటే, స్త్రీలకు కానిచోట్ల రోమాలు వస్తే, ముఖం మీద మొటిమలు వస్తే, నడుం సన్నబడాలంటే, కేశసౌందర్యం కోసం.... ఇంకా ఎన్నెన్నో సమస్యల నుండి బయటపడాలంటే.......

వాసిరెడ్డి సీతాదేవి
——— అందాలూ ఆడవాళ్ళూ....... 6.00

మీవారికి మీ మీద అనుమానమా? అత్తమామల పోరా?? ఆడబిడ్డలు అడకత్తెరలా?! ఇంకా ఎన్నో స్త్రీ సమస్యలకు అద్దంపట్టే రచన.

వాసిరెడ్డి సీతాదేవి
——— యథార్థ గాథలు........... 6.00

డీలక్స్ పబ్లికేషన్స్ ఏలూరు రోడ్, విజయవాడ-2




పెట్టుకుంది. "నన్నొగ్గి బాబూ! నేను గట్టిగా అరిచానంటే మా అయ్య లేచొస్తాడు. మీ రగతం కళ్ళ సూత్తాడు! అంత పని జరగడం నా కిట్టం నేదు. నన్నొగ్గేయండి బాబూ!"

"నా శీలం సెడిసేసి నన్ను నాశనం సెయ్యకు బాబూ!"

"ఒద్దు బాబూ! ఒద్దు మీ రంతా గొప్పోళ్ళు! నా లాటి నీచపుటక మనిషే నీ క్కావాలా బాబూ? పెళ్లి కావలసిన దాన్ని! నన్ను సెడిపి బుగ్గి సేయకు బాబూ."

ఎన్నో విధాల బతిమాలింది. బతిమాలుతూనే కన్నీళ్ళు పెట్టుకుంది. కన్నీళ్ళు పెట్టుకుంటూనే గింజుకుంది. కాని ఇవేవీ నా లోని రాక్షసుణ్ణి చంపలేక పోయాయి.

నా దాహం పూర్తిగా తీర్చుకుని ఆమెను వది లేశాను. అప్పటికే నా చేతిలోని టార్చిలైటు దూరంగా పడిపోయింది మా పెనుగు లాటలో. చీకట్లో ఆమె మొహం కనపడ్డం లేదు కాని ఆమె పెడుతున్న ఎక్కిళ్ళు మాత్రం గుండెల మీద సుత్తి దెబ్బల్లా వినపడుతున్నాయి. వెక్కుతూనే ఆమె అంది.

"తీరిందా బాబూ నీ యాకలి? ఇక హాయిగా తొంగో. నేను పోతుండా!" ఆమె వడివడిగా అడుగు లేస్తూ గుడిసె వైపు నడిచింది. ఆమె ఎక్కిళ్ళ శబ్దం క్రమంగా దూరమై నిశ్శబ్దంలో కలిసిపోయింది.

శూన్యమైన మనస్సుతో నే నక్కడే కూలబడి పోయాను.

నిమిషాలు అతి భారంగా గడుస్తున్నాయి.

నా మనస్సు క్రమంగా చైతన్యవంతం కాజొచ్చింది. జరిగిందేమిటి? ఒక్క పావు గంటలో ప్రమాణభంగం చేసి వాస్సునూ, ప్రవంచకత్వం చేసి రాధనూ. శీలంభంగం చేసి రత్తినీ అన్యాయం చేశాను. ఎక్కడి నుండో బయలుదేరి, మరెక్కడికో వెళదామనుకున్న నేను మధ్యలో మజిలీ చేయవలసి వచ్చింది. కాని ఆ మజిలీయే నా జీవితంలో మరపురాని మజిలీ అవుతుం దని గంట క్రితం వరకు వూహించనైనా లేదు.

నిన్నటి వరకు నిర్మలమైన సరోవరంలా గుండే నా మనస్సులో చిన్న గులకరాయి పడింది. అడుగునున్న మలినాం వన్నిటినీ బయటకు తీసింది.

ఆలోచనల మధ్య అరనై నిమిషాలు అరనై గంటల్లా గడిచాయి. అతి ప్రయాస మీద ఒక్కొక్క అడుగే వేస్తూ గుడిసెను సమీపించాను. లోపలి లాంతరు ఇంకా వెలుగుతూనే ఉంది. ఆ తలుపు తీసుకుని లోపలి కెళ్ళడానికి ధైర్యం చాలడం లేదు. తలుపు దగ్గరే రెండు నిమిషాలు నిలుచుండి పోయాను.

లోపలనుంచి తాత గట్టిగా తీస్తున్న ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వినిపిస్తున్నాయి. తలుపు తీశాను. తలుపు చప్పుడుకి తాత అటు నుండి ఇటు కదిలాడు. మూతలు పడుతున్న కళ్ళను ఒక్కసారి బరువుగా విప్పి నా కేసి చూసి మళ్ళీ నిద్రలో కొరిగాడు.

నేను మంచం మీద కూర్చున్నాను. ఆమె లోపల వంటింట్లో ఉన్నట్లుంది.

ఏ శబ్దమూ లేదు—ఎక్కిళ్ళ శబ్దంకూడా! ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి నిద్రలో కొరిగిందా?

ఏం చేయాలో తెలియని సంశయాత్మక స్థితిలో మనస్సు కొట్టుకుంటూంది.

లోపలి కెళ్ళి ఆమెకు క్షమాపణ చెప్పనా? నా దారిన నేను జారిపోనా?

పది నిమిషాల తరవాత ఒక నిశ్చయాని కొచ్చి లోపలకు నడిచాను. అక్కడి దృశ్యం నాలో మూల మూలలా ఉన్న భయా లన్నిటినీ వెలికి తీసింది.

మత్తు ఎప్పుడో వదిలి పోయింది!

చలి ఎప్పుడో పారిపోయింది!

పశుత్వం ఎప్పుడో చచ్చిపోయింది.

ఇప్పుడు నాలో ఉన్నది ఒక్కటే. భయం భయం! భయం! భయంకరమైన భయం! మనస్సును కోరుకోసే భయం! చూరుకు కట్టిన తాడులోంచి ఆమె వేలాడుతూంది!

ఇందాకటి పెనుగులాటలో రవికపీలికలైనట్లుంది! అప్పుడు చీకట్లో కనిపించ లేదు. ఇప్పుడు వెలుతుర్లో స్పష్టంగా కనిపిస్తూంది.

గంట క్రితం రెచ్చగొట్టిన ఆమె శరీరం ఇప్పుడు భీతి కలిగిస్తూంది. నాలుక బయటి కొచ్చింది..

జుత్తు మండి వూడిపోయి భుజాల నిండా. మొహం నిండా పరచుకుంది. ఆ జుత్తు మధ్య నుండి తెరిచి నట్లున్న కళ్ళు కనిపిస్తున్నాయి. అవి నా వైపే కసిగా కోపంగా చూస్తున్నాయి. ఆ నిశ్శబ్దంలో నా గుండె చప్పుడు నా కే స్పష్టంగా వినిపిస్తుంది! "పారిపో. పారిపో. ఆ తాత నిద్ర లేవకముందే పారిపో." మనస్సు పదేపదే హెచ్చరిస్తూంది. కాళ్ళు మాత్రం అక్కడినుండి కదల నంటున్నాయి.

రెండునిమిషం తరవాత శక్తినంతా కూడదీసుకుని బయటికి వచ్చాను. ఒక్క ఉదుటున తలుపు తీసుకుని బయట పడబోయాను. విసురుగా తీసిన తలుపు చప్పుడు చెయ్యక మానలేదు!

రెండు సార్లా తలుపు చప్పుడుకు లేవని తాత— ఈసారి లేచికూర్చుని కళ్ళు నులుముకుని చూశాడు.

"ఎక్కడికి బాబూ! ఇంత రేతిరేళ పోతుండారు?" నేను జవాబు చెప్పకుండానే వేగంగా బయటకు నడిచాను. "ఒక్క చనం ఆగు బాబూ నేను సాయం ఒత్తా" అన్న మాటలు లోపల నుంచి వినిపించాయి.

వడివడిగా ఒక వంద గజాల దూరం నడిచాను. కాని అక్కడినుండి అడుగు ముందుకు పడలేదు. అంతా చిమ్మ చీకటి! దారి బొత్తిగా తెలియడం లేదు.

పరిగెత్తాలి. ఎలా? ఎలా?

వెనకనుంచి అడుగుల చప్పుడు వినిపించింది. ముచ్చెమటలు పోశాయి అంత చలిలోనూ.

"ఎంత పని సేసినావురా నంజి కొడుకా!"


వెనుక నుంచీ కొస్త దూరంలో మాటలు కర్కశంగా వినిపించాయి. పరిగెత్తబోయాను. అడుగు ముందుకు పడలేదు.

అతను మరి కొస్త దగ్గరకు వచ్చాడు.

"సీడ మనసు నాయలా! సెద్దింటి పెబువువని నెత్తి నెత్తుకుంటే...ఇంటికే ఎసరెడతావురా సచ్చినోడా?"

ఈసారి అతన్ని మాటల్లో కర్కశత్వం స్థానాన్నే బాధ చోటు చేసుకొంది.

అతను ఇంకా దగ్గర కొచ్చేశాడు. ధైర్యం చేసి




వెనక్కు తిరిగాను. ఆ నక్షత్రాల చిరువెలుగులో అతని చేతిలో ఏదో వస్తువు మెరుస్తూ కనిపించింది.

అంత భయంలోనూ అది కొడవలని పోల్చుకోగలిగాను!

"నీ వల్లనేరా...నీలాటి రాచ్చసుడివల్లనేరా నా తల్లి సచ్చిపోనాది. నిన్నేటి సేసినా పాపం నేదు!"

ఏ క్షణంలోనైనా ఆగిపోవచ్చన్నట్లు నా గుండె టకటక లాడుతోంది. "నీలాటి ముదనష్టపోడిని నరికి పోగులేసి కాకులకూ గెద్దలకూ ఏస్తే గాని నాకు తృప్తి నేదురా!" అరుచుకొంటూ తిట్లు తిట్టుకొంటూ అతి సమీపంగా వచ్చేస్తున్నాడు.

ఒక్క ఉదుటున వెనక్కు తిరిగి పరిగెత్తబోయాను.

ఆ చీకట్లో రాయి తగిలి బోర్లా పడ్డాను. మరుక్షణంలోనే వీపులోకి బలంగా కొడవలి దిగింది!

• • •

ఎక్కడినుండో కుక్క గట్టిగా మొరుగుతుండడంతో తెలివోచ్చింది. పొట్ట కింద నేల గట్టిగా తగులుతోంది. తలకి ఏదో దెబ్బ తగిలినట్లు విపరీతంగా పోటు పెడుతోంది. ఒళ్ళంతా తిమ్మిరెక్కినట్లు మత్తుగా ఉంది. కళ్ళు తెరవకుండానే అలా పడుకొని ఉండిపోయాను. నెమ్మదిగా మనస్సు చైతన్యవంతం కాజొచ్చింది. గత రాత్రి సంఘటనలు ఒక్కొక్కటి గుర్తుకు రాసాగాయి.

'నిన్న రాత్రి అంత బలంగా నా వీపులో దిగబడ్డ కొడవలి నన్ను చంపనే లేదా?' కళ్ళు తెరవకుండానే వీపు తడిమి చూసుకొన్నాను. చిన్న నొప్పయినా లేదు.

అయితే నిన్న వీపులో కొడవలి దిగబడ్డం ఉత్త భ్రమేనా? అంత ఆవేశంలో వచ్చినవాడు నన్ను పొడవకుండానే వెనుదిరిగి వెళ్ళిపోయాడా?

నెమ్మదిగా కళ్ళు తెరిచాను. అప్పుడే తెల్లవారుతున్న ఆకాశం దర్శన మిచ్చింది.

చుట్టు ఉన్న పచ్చని పొలాల్ని చూద్దామని లేచి కూర్చుని చుట్టూ పరికించి చూశాను.

ఉలిక్కి పడ్డాను!

చుట్టూ ఉన్నవి పొలాలు కాదు! ఉత్త బీడు భూమి! అక్కడక్కడ చిన్న చిన్న పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి.

నిన్న రాత్రి లాంతరు వెలుగులో మొక్కలకున్న జొన్న కంకుల్ని కూడా స్పష్టంగా చూశాను!

ఉదయ మయ్యే సరికి ఎక్కడికి పోయాయవన్నీ ?!

ఏదో వూహ మనస్సులో తళుక్కున మెరిసింది.

తడబడే అడుగులతో చిన్న గుడిసె ఉన్న వైపుకి నడిచాను. అక్కడ ఉన్నది గుడిసె కాదు! రెండు మొండి గోడలు!!

రాత్రి జరిగిన దంతా కలకాదని రుజువు చేస్తూ ఆ మొండిగోడల మధ్య పడి ఉన్నాయి— రాత్రి హడావుడిలో నేను తొడుక్కోడం మరిచిపోయిన బూట్లు!

ఒక మైలు వ్యాసార్థంలో చిన్న గుడిసైనా లేదు!

ఇది...ఇది...ఎలా సంభవం?

ఇక్కడికి ఎప్పుడో వచ్చినట్లుంది. మనస్సు ఏవేవో జ్ఞాపకాలను తవ్వడానికి ప్రయత్నించి అలసిపోతోంది!

ఏవో జ్ఞాపకాలు కెరటాల్లా విరుచుకు పడబోతున్నాయి. కాని, ఒడ్డును చేరకుండానే వెనక్కు పోతున్నాయ్.

ఆలోచనలతో కొట్టుకొంటూ కారు వదిలేసిన వైపు నడిచాను. రాత్రి ఆ చీకట్లో...ఆ తాగుడు మైకంలో...ఎటునుంచి వచ్చానో గుర్తులేదు. అతి కష్టంమీద గుర్తు చేసుకొంటూ నడవ సాగాను. ఒక ఫర్లాంగు దూరం నడవగానే మర్రిచెట్టు కనిపించింది.

ఈ మర్రిచెట్టు !? ... మైగాడ్ ఇక్కడికి దగ్గర్లోనే ఒక చెరువు దాని. గబగబా ముందుకు నడిచాను. పడుపడిన చెరువు దర్శన మిచ్చింది. అక్కడక్కడ ఉన్న నీరు పచ్చగా పాకుడుతో నిండి ఉంది. ఒడ్డునంతా పిచ్చిమొక్కలు పెరిగి ఉన్నాయి.

ఇందాకటినుండి వెనక్కు పోతున్న ఆలోచనా కెరటం ఉధృతంగా ముందుకొచ్చింది!

దాదాపు పరిగెడుతూ కారు దగ్గర కొచ్చాను. దారి వెతుక్కోనక్కర్లేకపోయింది. నాకు బాగా పరిచయమైన దారిది! కారు దగ్గరకు రాగానే దగ్గర్లో ఉన్న మైలు రాయి దగ్గరకు నడిచాను.

అంతవరకు మనస్సులో ఉన్న అనుమానం నిజమయింది! గుండె లయతప్పి కొట్టుకొంది!

12 వ నంబర్! నా జీవితంలో మర్చిపోలేని మైలు రాయి! ఏడేళ్ళ క్రితం ఈ మైలు వద్దే నాన్న కారు ఆగి ఉంది.

సరిగ్గా ఈ మర్రిచెట్టు దగ్గరే నాన్నగారి శవాన్ని వూరంతా చూశారు. ఈ చెరువు ఒడ్డునే ఒక రోజంతా కూర్చొని దుఃఖించాను. అప్పట్లో వూరు వూరంతా చెప్పుకొన్నారు—

"నాన్నగారి వీపులో కొడవలి దింపి ఎవరో హత్య చేశారు. అందు క్కారణం విష్ణువార్మకమైన రాజకీయాలు" అని.

ఇంకో విషయం వూళ్లో కొందరు చెప్పుకొన్నారు.

"అక్కడికి దగ్గర్లోనే ఉన్న పూరిగుడిసె తగలడిపోయి ఒక తండ్రీ, కూతురూ చచ్చిపోయారు. అందు క్కారణం అగ్నిప్రమాదం అని. ఆ రెంటికీ సంబంధం ఉందని ఒక్కరూ ఊహించలేదు. కనీసం మా కుటుంబపు గిట్టని శత్రువులు కూడా!"

నాన్న హత్య! తండ్రీ కూతుళ్ళ ఆత్మహత్య!!

జరిగిందేమిటో నిమిషంలో అర్థమయిపోయింది.

నా వూహల్ని అడుగునమార్తి కూడా కొన్ని బలహీనమైన క్షణాల్లో లొంగిపోయారా?

వూరు వూరంతా ఆయన్ని దేవుడిగా ఆరాధించడం ఆ తండ్రీ కూతుళ్ళ ఆత్మలకు శాంతి కలిగించలేదా?!

అందుకే కనీసం నా ఒక్కడి మనస్సులోంచైనా ఆ దేవుడి రూపం చెరిపేసి అసలు రూపం చూపెట్టాలనుకొన్నాయా?!

ఏదో చేదు భావన మనస్సునంతా వెగటుగా మార్చేసింది! అతి వేగంగా కారు దగ్గరకు నడిచి డ్రైవింగ్ సీట్లో కూలబడ్డాను. రేర్ వ్యూ మిర్రర్‌లో నా మొహం నాన్న మొహంలా కనిపించింది ఒక్క క్షణం! ★